నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 2, ఏప్రిల్ 2026 పేజీలు:4



# ఉప్పరగూడెంలో భక్తిపారవశ్యం

- తీర్థ ప్రసాదం, అన్నదానం నిర్వహణ
- 'స్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో మార్మోగిన ఆలయం

2 లో..



## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా

# కొవ్వూరి సంగమేశ్వర్

### పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు ఉత్తర్వులు జారీ



(నేటి ఫోకస్‌న్యూస్), భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-ఏప్రిల్ 1:

తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా కోవూరు సంగమేశ్వర్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వూరు సంగమేశ్వర మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవ సారి అవకాశం రావడం తాను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. రాష్ట్రంలో బిజెపి మరింత బలోపేతంగా చేయడానికి కృషి చేస్తానని, తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర బిజెపి పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

• కొ

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



2 లో..





## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

వనపర్తికి చెందిన పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మెగా రెడ్డి బుధవారం పరామర్శించారు. మూడవ వార్డుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యూనస్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. అదే వార్డుకు చెందిన పజీలత్ బేగం ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుమారుడు సాదిక్ ను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు. అలాగే అదే కాలనీకి చెందిన జమీల్ సాహెబ్ కుమారుడు వలీదు హుస్సేన్ (14) మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆ తర్వాత నాగవరం తండాకు చెందిన మన్యం నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మార్జిన్ పెంచేవరకు సమ్మె

కవాడిగూడ/అల్వాల్, ఏప్రిల్ 1: రాష్ట్రంలో రిటైల్ చికెన్ షాపుల యజమానులకు పౌల్ట్రీ సంస్థలు మార్జిన్‌ను పెంచి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ నేతలు జి. రాజు, వరుణ్‌యాదవ్ డిమాండ్ చేశారు. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచేవరకు చికెన్‌షాపుల నిరవధిక బంద్‌ను కొనసాగిస్తామని హెచ్చరించారు. బుధవారం ఇందిరాపార్కు వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో చికెన్ షాపుల యజమానులు ధర్నా నిర్వహించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన చికెన్ షాపుల యజమానులు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని పౌల్ట్రీ కంపెనీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు జి.రాజు, వరుణ్‌యాదవ్ మాట్లాడుతూ.. మార్జిన్ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. పౌల్ట్రీ సంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వం వెంటనే స్పందించ కుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. చికెన్ వ్యాపారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్‌లు మద్దతు ప్రకటించారు. ఇందిరా పార్కు ధర్నాలో వారు మాట్లాడుతూ.. పౌల్ట్రీ సంస్థలు లాభాల పెంచుకోనేందుకు రిటైల్ వ్యాపారులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. మార్జిన్‌ను26 శాతం నుంచి 10 శాతానికి తగ్గించ టం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు లింగస్వామి, మహ్మద్ ఆయూబ్, రవిగౌడ్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మార్జిన్ పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో పలుచోట్ల చికెన్ షాపుల యజమానులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని అల్వాల్‌లో 140 చికెన్ షాపుల యజమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

# ఉప్పరగూడెంలో భక్తి పారవశ్యం

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఏప్రిల్ 01:

భక్తి మార్గంలో నడిచే ప్రతి హృదయానికి దేవుని జయంతి ఉత్సవాలు ఒక దివ్యానుభూతి. ఆ పవిత్ర సందర్భాల్లో భక్తి, శరణాగతి, సేవా భావాలు కలిసి మనసుకు అపారమైన ప్రశాంతతను అందిస్తాయి. అటువంటి పుణ్య క్షణాల్లో శ్రీ అయ్యప్ప స్వామి జయంతి మహోత్సవం ఉప్పరగూడెం గ్రామంలో భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగింది. మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన జయంతి మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం పంపిణీ చేసి, అన్నదానం కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పంగుణి ఉత్తర నక్షత్రం ఆధ్యాత్మిక మహిమతో నిండిన ఈ పవిత్ర దినాన, గ్రామంలోని ఆలయం భక్తుల రద్దీతో కళకళలాడింది. ఉదయం నుంచే "స్వామియే శరణం అయ్యప్ప" అనే నినాదాలతో ఆలయం మార్మోగి, ప్రతి హృదయం భక్తి తరంగాలలో మునిగిపోయింది. స్వామివారికి నిర్వహించిన అభిషేకాలు, అర్చనలు భక్తుల మనసుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలించాయి. అయ్యప్ప స్వామి ఉపదేశించిన నియమ నిష్ఠలు, వినయం, సమానత్వం వంటి విలువలను భక్తులు ఆచరణలో పెట్టాలని సంకల్పించారు. ప్రతి ఒక్కరూ స్వామివారి దివ్య కటాక్షం కోసం ప్రార్థిస్తూ ఆత్మీయతతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేయగా, అన్నదానం కార్యక్రమం సేవా భావానికి ప్రతీకగా నిలిచింది. అన్నదానం ద్వారా 'మానవ సేవే మాధవ సేవ' అనే సత్యాన్ని మరోసారి స్మరించుకున్నారు. చిన్నా పెద్దా, ధనిక భేదం లేకుండా అందరూ ఒకే స్థాయిలో భోజనం చేయడం ద్వారా అయ్యప్ప స్వామి బోధించిన సమానత్వం ప్రతిఫలించింది. ఈ దివ్యమైన జయంతి వేడుకలు భక్తుల హృదయాల్లో భగవద్భక్తిని మరింత పెంచి, జీవన మార్గంలో ధర్మం, శాంతి, సేవ అనే విలువలను నింపాయి. "స్వామియే శరణం అయ్యప్ప" అనే నినాదంతో ముగిసిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, నాయకులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# పాతబస్తీలో హైడ్రా ఆపరేషన్

- 6,500 చ.గ క్రీడా మైదానానికి ఫెన్సింగ్
- ఐదు భవనాలు, రెండు గదులు నేలమట్టం చేసిన అధికారులు
- ఆ స్థలం విలువ రూ.100 కోట్లు
- బాలానగర్‌లో పార్కు స్థలం కాపాడిన హైడ్రా

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 1:

పాతబస్తీలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. మైలార్ దేవ్‌పల్లి శాస్త్రిపురంలోని 6500 చదరపు గజాల క్రీడా మైదానంలో ఆక్రమణలను బుధవారం తొలగించింది. ఈ స్థలం విలువ రూ.100 కోట్లు ఉంటుందని సంస్థ పేర్కొంది. ఈ నిర్మాణాన్ని కూల్చిన హైడ్రా.. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. క్రీడా మైదానం ఆక్రమణదారులకు పాతబస్తీలో బలంగా ఉన్న ఓ పార్టీ నాయకుడి అండదండలు ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఓ ప్రజా ప్రతినిధి ముఖ్య అనుచరుడికి చెందిన గ్రూపు సభ్యులే క్రీడా మైదానం కబ్జా వెనుక ఉన్నా రని స్థానికులు చెబుతుంటారు. వివరాల్లోకి వెళితే.. రాజేం ద్రనగర్ మండలం శివరాంపల్లి నేషనల్ పోలీస్ అకాడమి ముందు గల రాఘవేంద్రకాలనీని ఆనుకుని ఉన్న శాస్త్రిపురం కాలనీలో 188 ఎకరాల స్థలంలో హుడా అనుమతితో 1800లకుపైగా ప్లాట్లతో లే అవుట్ అభివృద్ధి చేశారు. లే అవుట్‌లోని పలు ప్రాంతాల్లో పార్కులతో పాటు 6500 చదరపు గజాల స్థలాన్ని ప్లే గ్రౌండ్ కోం కేటాయించారు. ప్లే గ్రౌండ్ చుట్టూ ప్రహరీ, గేట్లు కూడా ఏర్పాటు చేయగా, వాటి ని కూల్చివేసి కబ్జాదారులు ప్లాట్లుగా విభజించి విక్రయించా రు. అలా విక్రయించిన క్రీడా మైదానం స్థలంలో ఐదు, నాలుగు, మూడు అంతస్తులతో వేర్వేరుగా ఐదు భవనాలు నిర్మిస్తున్నారు. వాటన్నింటిని బుధవారం హైడ్రా అధికారు లు నేలమట్టం చేశారు. పక్కనే ఉన్న మరో రెండు గదులూ తొలగించారు. మరో రెండు భవనాల్లో ప్రజలు నివసిస్తుండ డంతో.. ఖాళీ చేసేందుకు వారికి కొంత సమయమిచ్చారు. ఖాళీ చేయగానే వాటిని కూడా కూల్చేస్తామని హైడ్రా అధికా రులు తెలిపారు. ఆక్రమణలు తొలగించి స్థలం కాపాడడం పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

### బాలానగర్‌లో పార్కు స్థలం..

నకిలీ బాలానగర్‌లో పార్కు కబ్జా ప్రయత్నానికి హైడ్రా చెక్ పెట్టింది. 968 చదరపు గజాల స్థలానికి బుధవారం హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారు. బాలానగర్‌లోని 7.12 ఎకరాల స్థలంలో 1983లో లే అవుట్ అభివృద్ధి చేశారు. లే అవుట్‌లో పార్కుగా చూపిన స్థలం చుట్టూ ప్రహరీ, గేటు కూడా జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసింది. 2019లో తప్పుడు పత్రాలతో ఆ స్థలం నాదని చూపిన అబ్దుల్ రహ్మాన్ అలియాస్ గోపాల్ అనే వ్యక్తి అనుమతులు తెచ్చుకొని నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధమయ్యాడు. దీంతో కబ్జాదారుడిపై జీహెచ్‌ఎంసీ అధికారులు, సొసైటీ ప్రతినిధులు కేసులు పెట్టారు. ఈ నేపథ్యంలో పార్కు స్థలంలో కబ్జాదారులు ఉంచిన సామాగ్రిని తొలగించిన హైడ్రా.. బోర్డులు ఏర్పాటు చేసింది.

# నేడు హనుమాన్ జయంతి

- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు
- మద్యం దుకాణాలు బంద్
- బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 1:

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం నగరంలో విజయయాత్ర ర్యాలీ నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు గౌలిగూడ రామాలయం నుంచి ప్రారంభమై రాత్రి 8 గంటలకు తాడ్‌బండ్‌లోని హనుమాన్ ఆలయానికి విజయయాత్ర చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. గౌలిగూడ రామాలయం, పుత్లిబౌలి, నారాయణగూడ, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, అశోక్‌నగర్, గాంధీనగర్, ప్రాగాటూల్స్., కవాడిగూడ, సీజీఓ టవర్స్, బస్సీలాల్‌పేట్, బైబిల్ హౌస్, ఘన్సీమండి, సిటీలైట్ హోటల్, బాటా, ఉజ్జయినీ మహంకాళి టెంపుల్, ప్యారడైజ్ క్రాస్‌రోడ్స్ పారంతంలో ట్రాఫిక్ మళ్లించనున్నట్లు జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. విజయయాత్ర సందర్భంగా హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిఒ‌ధిలో ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం, కల్లు దుకాణాల్లో విక్రయాలపై నిషేధం విధించారు. మల్కాజిగిరి కమిషనరేట్‌లో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

### వాహనాల దారి మళ్లింపు ఇలా..

లక్డీకాపూల్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనాలను బషీర్‌బాగ్ వైపు.. దిల్‌సుఖ్‌నగర్ నుంచి మెహదీపట్నం వైపు వచ్చే వాహనాలను ఎల్‌బీనగర్ మీదుగా మెహదీపట్నం వైపు పంపుతారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి 14 ఉప యాత్రలు ప్రధాన ర్యాలీలో కలువనున్నాయి. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో యాత్ర రెండు కిలోమీటర్ల మేర మాత్రమే ఉంటుంది. సాయంత్రం 5.30 గంటలకు సీటీఓ జంక్షన్ చేరుకున్న తర్వాత తాడ్‌బండ్ వరకు ఆంక్షలు ప్రారంభమవుతాయి. ర్యాలీ జరుగుతున్న ప్రాంతాలను సీసీ టీవీల ద్వారా పోలీసు అధికారులు పరిశీలిస్తారు.

# గడ్డి మందు (పారా క్యాట్) నియంత్రణపై అసెంబ్లీ తీర్మానం

**-ప్రజారోగ్య రక్షణలో కీలక అడుగు.**

**-ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. ఆదిత్య రెడ్డి**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

గడ్డి మందు (పారా క్యాట్) తయారీతోపాటు వినియోగంపై సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి తీర్మానించడం శుభ పరిణామమని ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన, సమయోచిత నిర్ణయమని ఆయన అభివర్ణించారు. పారా క్యాట్ వంటి అత్యంత ప్రమాదకర రసాయనం ఆత్మహత్యల కోసం వినియోగించబడుతూ తీవ్రమైన విష ప్రభావాలకు అనేక మరణాలకు కారణం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఊపిరితులపై తీవ్రమైన ప్రభావం చూపి ప్రాణాంతక పరిస్థితులకు దారితీస్తుందని దీనికి సమర్థమైన యాంటీడోస్ అందుబాటులో లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విష ప్రభావ ఘటనలను తగ్గించడం రైతుల్లో అవగాహన పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన అడుగు ముందుకు పడడంతో సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# చిన్నారుల మృతి.. తల్లిదండ్రులకు గుండె కోత

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

వనపర్తి జిల్లా కేంద్రంలోని 25 వ వార్డులో నివసించే జర్నలిస్ట్ సిరాజుద్దీన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యం బారిన పడి ఏకకాలంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో వారికి గుండె కోత మిగిలిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో గుండెను రాయిగా చేసుకుని మనోధైర్యంతో విషాదాన్ని మరచిపోవాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ రవి యాదవ్, మైనారిటీ నాయకుడు రహీం, లక్కాకుల సతీష్, జంపన్న యాదవ్, రఫీక్, ఇర్ఫాన్, వసీం, బషీర్, జహంగీర్, అస్లాం, జమీల్, తిరుపతి యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అడెల్లి రవీందర్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా అడెల్లి రవీందర్ ను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ఉత్తర్వులు జరిచేశారు. వరుసగా 3 వ సారి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులు కావడం పట్ల అడెల్లి రవీందర్ హర్షం వ్యక్తం చేశారు నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఫ్రూ రఘునందన్ మీజ అంజిరెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అభినందనలు తెలియజేశారు పార్టీని పటిష్టం చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతానని తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 01

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా దేవి అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు రోజా-నర్సింగం దంపతుల పెళ్లి రోజు సందర్భంగా బుధవారం పాఠశాలలో 150 మంది విద్యార్థులకు బాగారా చికెన్ తో భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోజా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం శారదా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం లభిస్తుందన్నారు. మా పాఠశా లలో ప్రతి ఒక్కరూ వారి ఆనందాలను విద్యార్థులతో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమలా దేవి, రాయలు, రేణుక, షేక్ దర్గా హుస్సేన్, మమత, పల్లవి, సమ్మక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర రెడ్డి ఆత్మకు శాంతి కలగాలి

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయవేత్త ఆత్మకూర్ సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రార్థించారు. మార్చి 22న వయోభారంతో మృతి చెందిన సుధాకర్ రెడ్డి రాజకీయాల్లో నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీలో ఉంటూ ప్రజల కోసం పరితపించే వారిని కొనియాడారు. బుధవారం సుధాకర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ఏకాదశదినకర్మలో నిరంజన్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి కుమారుడు పురుషోత్తం రెడ్డిని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేణు యాదవ్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, నాయకులు కుమార్ యాదవ్, కృపానంద్ గౌడ్, సేనాపతి, నాగేంద్రం యాదవ్, సింగిరెడ్డి కురుమూర్తి, గజ్జె రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం పరిధిలో యువకుడు గల్లంతు

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1



రామచంద్రపురం మండలం ఏదుల నాగులపల్లి గ్రామానికి చెందిన కావెలి ప్రభాకర్ (32) కనివించకుండా పోయాడు. ఈ మేరకు అతని అన్న కావెలి మహేష్ భానూర్ బీడీఎల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోయిన ప్రభాకర్ ఇప్పటివరకు తిరిగి రాలేదని పేర్కొన్నాడు. బంధువుల వద్ద, సమీప ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపాడు.

పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతోంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం




## ఎల్పీజీ--సీఎన్‌జీ కొరతతో కుదేలైన ఆటో డ్రైవర్ల బతుకులు: వేముల మారయ్య

నాచారం,మార్చి31(నేటి ఫోకస్ న్యూస్):

"ఎల్పీజీ--సీఎన్‌జీ గ్యాస్ కొరత ఆటో డ్రైవర్ల బతుకులను బజారుపాలు చేసిందని బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నాచారం చౌరస్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేసి మల్లాపూర్ గ్యాస్ పంపు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. "బంకుల్లో గ్యాస్ లేదు... గంటల తరబడి క్యూలో నిలబడ్డా దొరకదు... గ్యాస్ లేకపోతే బండి కదలదు... మరి మా ఆటోలు ఎలా నడవాలి?" అంటూ వేముల మారయ్య ప్రభుత్వాలను నిలదీశారు. "ఒక వైపు ఆదాయం లేదు... మరోవైపు అప్పుల బారం... ఇంట్లో పిల్లలకు అన్నం పెట్టలేని దుస్థితి. ఆటో డ్రైవర్ల బతుకులు బజారుపాలవుతున్నాయి" అంటూ ఘాటుగా విమర్శించారు. ఫైనాన్స్ కట్టలేని స్థితికి చేరుకున్న డ్రైవర్లను సీజ్ పేరుతో వేధిస్తే యూనియన్ పరంగా ఫైనాన్సర్లపై కేసులు పెడతాం అని కఠిన హెచ్చరిక చేశారు. అలాగే బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు గ్యాస్ అమ్ముతున్న డీలర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎల్పీజీ--సీఎన్‌జీ గ్యాస్ సరఫరాను సక్రమం చేయాలని, లేకపోతే రోడ్డుపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాండు నాయక్, శాతం రమేష్, రామాంజనేయులు, హైమద్ భాయ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ఆటో డ్రైవర్లు హాజరై నిరసనను విజయవంతం చేశారు.



## శోభయాత్ర జరిగే వీధులను పరిశీలించిన డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, సీఐ వెంకటేశం

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1

హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా గురువారం సాయంత్రం హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే శోభయాత్ర శాంతియుతంగా జరపాలని ఆలయ కమిటీ సభ్యులకు డిఎస్పి సత్తయ్య గౌడ్ సూచించారు.

శోభయాత్ర జరిగే వీధులను డి.ఎస్.పి, సీఐ వెంకటేశం పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు డిఎస్పి సత్తయ్య గౌడ్ ను సీఐ వెంకటేశను శాలువాతో సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొత్తగొల్ల సోమశేఖర్, చిన్న పటేల్, పవన్ గౌడ్, ఆశి రెడ్డి, భట్కరి ప్రభు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల యాక్షన్ ప్లాన్..

### మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

తొర్రూర్ టౌన్ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 1:





తొర్రూరు మండల పరిషత్ కార్యాలయంలో... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు అధ్యక్షాతలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశశీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న గ్రామాల అభివృద్ధి పట్ల, అలాగే ఏప్రిల్ 2న జరిగే గ్రామ సభల గురించి అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ పుల్లారావు, తహసిల్దార్ జీ.శ్రీనివాస్,ఎస్సై శివరామకృష్ణ, ఎం పి ఓ పూర్ణచందర్, ఎం ఈ ఓ బుచ్చయ్య ్ۖరానజ మెడికల్ ఆఫీసర్,అగ్రికల్చర్ ఏఈ.నరసయ్య, వెలుగు ఏపీఎం సునీత,హౌసింగ్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయండి...



**లోకసభలో ఖమ్మం ఎంపీ డిమాండ్...**

**విభజన హామీలు అమలు చేయాలి..**

**తెలంగాణకు న్యాయం చేయండి**

**బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి**

**ఖమ్మం, పాలమూరును పట్టించుకోండి**

**భద్రాచలం నుంచి ఆంధ్రా లో కలిసిన నాలుగు గ్రామపంచాయతీలను తిరిగి ఇచ్చేయండి**

**కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి, కేటీపీఎస్ విస్తరణ పై దృష్టి సారించాలని గళమెత్తిన రామసహాయం**

**న్యూ ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

హామీలు కాగితాలకే పరిమితం కావద్దు

విభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా

అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయి విద్యాసంస్థలు అవసరం

తెలంగాణలో ఎన్‌ఐటి (చీ×ు), ఐఐఎం (××వీ), ఐఐఎస్‌ఇఆర్ (××ూజు=), సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు.

పారిశ్రామికాభివృద్ధి, ఐటీ విస్తరణ

ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఖమ్మం జిల్లా ప్రస్తావన

మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఎప్పుడు..?

సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.

నీటి వనరులపై న్యాయం

గోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు.

కేటీపీఎస్ కు సంబంధించి..

కేటీపీఎస్ (ఖుూా) థర్మల్ పవర్ స్టేషన్‌కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం.. అదనపు నిధులు కేటాయించాలని కోరారు.

కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ కావాల్సిందే..

వరంగల్‌కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం మరియు ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు.

భద్రాచలం గ్రామాల సమస్యపై..

రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు.

ఏపీ సోదర, సోదరీమణులారా..

అది బ్లాక్ డే కాదు..

రెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశం

ఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులరా.. అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ... రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

సమాన న్యాయం చేయాలి..

ఆంధ్రప్రదేశ్‌కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.



## ఆంజనేయ స్వామి ఆలయంలో భట్కరి ప్రభు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1

సదాశివపేటలో హనుమాన్ నగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భట్కరి ప్రభు ఆధ్వర్యంలో మందిరంలో పూజలు, స్వామివారికి అభిషేకాలు, డోలారోహణం, పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ భట్కరి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం హనుమాన్ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందాలని భట్కరి ప్రభు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## నందిగామలో వ్యక్తి అదృశ్యం

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన ఆకుల గంగారాం (45) అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. భార్య ఆకుల లక్ష్మి ఫిర్యాదు మేరకు గంగారాం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని తెలిపారు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు.

ఈ మేరకు బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి, గంగారాం ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.